క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: సరుబుజ్జిలి మండలం యరగాం గ్రామానికి చెందిన ఊణ్న కల్యాణి అనారోగ్యంతో బాధపడుతుంది. శస్త్రచికిత్సకు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తును స్పీకర్ తమ్మినేని సీతారాం పరిశీలించి చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.65 వేలు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. యరగాం సర్పంచ్ రవి, నాయకుడు కింజరాపు సురేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



సత్సంగంలో పాల్గొన్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

బూర్జ: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని పాలకొండ సత్యసాయి సేవా సమితి సభ్యుడు ఎన్వీ రమణ అన్నారు. మండలంలోని పీఎల్‌దేవీపేటలో ఆదివారం దివ్య జీవన సత్సంగ సమావేశం నిర్వహించారు. పలువురు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. కంచుమోజు రామ్మోహన్‌రావు, జద్దు జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు



కలాం విగ్రహాని పూలమాల వేస్తున్న దృశ్యం

బూర్జ: మండలంలోని పెద్దపేట ఆర్ప్ సంస్థ కార్యాలయ ఆవరణలో అబ్దుల్ కలాం జయంతిని సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలు కొనియాడారు. అలాగే జాతీయ మహిళా వ్యవసాయ దినోత్సవం సందర్భంగా మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతూ ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మన్యం సహజ రైతు ఉత్పత్తి, ఆర్ప్ సంస్థ సీఈఓ బెండి శంకరరావు, ఆర్ప్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

జలుమూరు: మండలంలోని అల్లాడ గ్రామంలో సింధూర ఆస్పత్రి, బ్యాంకర్స్ కాలనీ ప్రతినిధులు సంయుక్తంగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు వై.లింగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 12 మందికి శ్రీకాకుళం, విశాఖ తదితర ఆస్పత్రులకు రిఫర్ చేశారు. వైద్యులు పి.మాలతి, పి.క్రాంతి, పి.సింధూర, ఎం.ధనుంజయరావు, అనితదేవి, జోనల్ కన్వీనర్ వి.వి.ఎస్.ఎస్.మూర్తి, ఎస్.రామారావు, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఔదార్యం..



యోగేష్ కుటుంబానికి రూ.40 వేల నగదును అందజేస్తున్న ట్రస్టు సభ్యుడు

కొత్తూరు: మండలంలోని కుంటిభద్రకు చెందిన భగత్ సింగ్ ట్రస్టు సభ్యులు తమ ఔదార్యం చాటుకున్నారు. పలాస మండలం శాశనాం గ్రామానికి చెందిన గిన్ని యోగేష్ కుమార్తె నైనిస కాన్సర్‌తో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్టు సభ్యులు ఆదివారం హైదరాబాద్ వెళ్లి యోగేష్‌కు రూ.40 వేలు అందించారు. అలాగే కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన తిరపతి సురేష్ కుమారుడు గుండె వ్యాధితో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. ఆస్పత్రికి వెళ్లి రూ.15 వేలు అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ నడిమింటి జగదీష్ తెలిపారు.



పాతపట్నం: నీలమణిదుర్గ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: ఉర్లాంలో దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నరసన్నపేట: దుర్గాభవానీ కార్ స్టాండ్ వద్ద దుర్గాదేవికి పూజలు చేస్తున్న భవానీ భక్తులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో దుర్గదేవికి పూజలు చేస్తున్న భక్తులు

కరుణించమ్మా.. కనకదుర్గమ్మ..

- దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం..
- నీలమణిదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: హిరమండలంలో పూజలందుకుంటున్న నీలమణి దుర్గ అమ్మవారు



జలుమూరు: శ్రీముఖలింగంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు



ఆమదాలవలస రూరల్: కలివరంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గాదేవిని పలు రూపాల్లో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక, కుంకుమ పూజలు నిర్వహించారు. పాతపట్నంలోని నీలమణిదుర్గ అమ్మవారికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పట్టు వస్త్రాలు సమర్పించారు. గ్రామాల్లోని దుర్గాదేవి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



పొందూరు: తండ్యాంలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారు



జలుమూరు: శ్రీముఖలింగంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నరసన్నపేట: సంతపేట శివాలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



బూర్జ: బూర్జలో దుర్గాదేవికి పూజలు నిర్వహిస్న భక్తులు



సారవకోట: సారవకోటలో నీలమణి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

ఘనంగా పాలపోలమ్మ పసిడి కిరీటం ఊరేగింపు



అమ్మవారి కిరీటాన్ని తీసుకువస్తున్న స్పీకర్ దంపతులు

ఆమదాలవలస: పట్టణ గ్రామదేవత పాలపోలమ్మ అమ్మవారి పట్ల ఆమదాలవలస పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు భక్తిని చాటుకున్నారు. అమ్మవారికి స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు సమర్పించిన పసిడి కిరీటాన్ని ఆదివారం పట్టణ ప్రధాన రహదారిలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ ప్రారంభించారు. నూతన కిరీటాన్ని సభాపతి సతీమణి వాణీసీతారాం తయారు చేయించారు. అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా కిరీటాన్ని తీసుకువెళ్లారు. వేద పండితులు, పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పసిడి కిరీటాన్ని ఆలయానికి అందజేశారు.

దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక అలంకరణతో ముస్తాబైన అమ్మవారిని వందలాది మంది భక్తులు దర్శించుకునేలా సిద్ధం చేశారు. ఆమదాలవలస నియోజకవర్గం ప్రజానీకాన్ని చల్లగా చూడాలంటూ అమ్మవారిని కోరుకుంటున్నట్లు సభాపతి దంపతులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూన బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు జె.కె.వెంకటేశ్వరరావు, శిల్లా మల్లికార్జునరావు, బి.రాజేష్, గుడ్లబాబు, కటకం పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విక్రాంత్‌కు సత్కారం



విక్రాంత్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: శాసన మండలి విప్‌గా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ను ప్రభుత్వం ఇటీవల నియమించింది. పాలకొండలోని ఆయన నివాసం వద్ద కొత్తూరు మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఘనంగా సత్కరించారు. విప్‌ను సత్కరించిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ లోతుగెడ్డ తిరుపతిరావు, సర్పంచ్‌లు పెదకోట సాదుబాబు, యర్లంకి ధర్మారావు, వంబరవిల్లి సూర్యనారాయణ, గందవరపు నాగేంద్ర పాల్గొన్నారు.

సత్యసాయి జన్మదిన వేడుకలు ప్రారంభం



భజనల్లో పాల్గొన్న శ్రీకాకుళం పెద్ద మందిరం భజన మండలి సభ్యులు

నరసన్నపేట: స్థానిక మారుతీనగర్ సత్యసాయి మందిరంలో సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. లోక కల్యాణార్థం వంద గంటల సంకీర్తన కార్యక్రమాలు చేపట్టారు. వంద గంటల భజనను జోనల్ కన్వీనర్ వీవీఎస్ఎన్ మూర్తి ప్రారంభించారు. ఆదివారం 2 గంటలకు ప్రారంభమైన భజనలు నిరంతరాయంగా నిర్వహిస్తారు. నవంబర్ 23 బాబా జన్మదినం వరకు రోజూ వివిధ భక్తి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మూర్తి తెలిపారు. వంద గంట భజనల్లో 33 భజన మండలి సభ్యులు పాల్గొనున్నట్లు తెలిపారు. మందిరం కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, ప్రతినిధులు గుప్త, అప్పలస్వామి, తర్ర చిన్న జగ్గునాయుడు, నాగేశ్వరరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతపై అవగాహన

నరసన్నపేట: ప్రతి ఒక్కరూ చేతుల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, మహిళలు దీనిపై పూర్తి అవగాహన పెంచుకోవాలని డీఆర్‌డీఏ పీడీ డీవీ విద్యాసాగర్ అన్నారు. ప్రపంచ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్న పీడీ మహిళలకు చేతుల పరిశుభ్రత ప్రాధాన్యతలను వివరించారు. వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. స్వయం శక్తి సంఘాల్లో ఉన్న మహిళలు దీనిపై మరింత శ్రద్ధ చూపాలన్నారు. ఏసీ కొండలరావు, ఏపీఎం హేమసుందర్ పాల్గొన్నారు.

బూర్జలో..

బూర్జ: ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవాన్ని మండలంలోని మదనాపురం గ్రామంలో ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు ఆధ్వర్యం నిర్వహించారు. జంగాలపేటలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో మహిళలకు అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలిలో..

సరుబుజ్జిలి: చేతులు పరిశుభ్రంగా ఉంటే అంటువ్యాధులను దూరం చేయవచ్చునని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ తెలిపారు. వెలుగు సమాఖ్య సభ్యులు ఆధ్వర్యంలో ప్రపంచ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. వెలుగు సీసీ కూన రోజాలత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధురాలి అదృశ్యం

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామానికి చెందిన కొర్రాయి అప్పల నరసమ్మ శనివారం నుంచి కన్పించడం లేదని కుమారుడు సింహాచలం ఆదివారం సారవకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అన్నయ్య కుమారిడి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంతవరకు రాలేదన్నారు. చుట్టు పక్కల గ్రామాలలో వెతికినా..ప్రయోజనం లేక పోవడంతో ఫిర్యాదు చేన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ అప్పారావు తెలిపారు.

కరజాడ వాసికి అరుదైన గౌరవం



అవార్డు అందజేస్తున్న మంత్రి బొత్స

మెళియాపుట్టి: మండలంలోని కరజాడ గ్రామానికి చెందిన నెమలిపురి సత్యనారాయణ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డ్ పొందారు. విశాఖపట్నంలోని నీరుకొండ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 'ప్రిజన్ రైటింగ్ డ్యూరింగ్ ఎమర్జెన్సీ ఇన్ ఇండియా ఎస్టడీ' అనే అంశంపై పరిశోధన చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ చేసిన తొలి భారతీయుడిగా నిలిచారు. ఆదివారం విజయనగరంలో రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ చేతులమీదుగా లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్ అందుకున్నారు. ఇతను పలు పరిశోధనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇదివరకే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి అవార్డులు సైతం అందుకున్నారు. రానున్న కాలంలో మరిన్ని పరిశోధనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలానికి చెందిన వ్యక్తికావడంతో పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

నేడు శ్రీముఖలింగంలో గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు: మండలంలోని శ్రీముఖలింగం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.7.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.21.30 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయిలను ప్రారంభిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఆల్ ఇండియా మెడిసిన్‌లో 200వ ర్యాంక్



సాగర్

ఆమదాలవలస రూరల్: మండలంలో వంజంగిపేట గ్రామానికి చెందిన పొన్నాడ సాగర్ ఆల్ ఇండియా మెడిసిన్ సూపర్ స్పెషాలిటీ (డీఎం) ఎంట్రన్స్ పరీక్షలో 200వ ర్యాంక్ సాధించినట్లు కుటుంబ సభ్యులు ఆదివారం తెలిపారు. మెడిసిన్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన సాగర్‌ను గ్రామస్తులు అభినందించారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- చాపరలో గడపగడపకు మన ప్రభుత్వం

మెళియాపుట్టి: మండలంలోని చాపర సచివాలయం పరిధి చాపర గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి నవరత్నాలను వివరించారు. జగనన్న పాలనలో ప్రజలు జనరంజకంగా ఉన్నారన్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, పింఛన్ కానుక, ఇంటి స్థలం, అమ్మఒడి పథకాలు అందాయని ఆనందంగా ఉన్నామన్నారు. మళ్లీ జగనన్నే మాకు కావాలన్నారు. ఒక్కో ఇంటికి లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని, జగనన్న వెంటే ఉంటామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, సర్పంచ్ బోసి రామారావు, ఉపసర్పంచ్ సంహాచలం, ఎంపీటీసీ శ్రీరాం మిన్ని, మండల నాయకులు బైపోతు ఉదయ్ కుమార్, పల్లి యోగి, కె.శశిభూషణరావు, పి.జయమునిరావు, బైపోతు తేజారావు, తాళాబత్తుల ప్రసాదరావు, బమ్మిడి పున్నయ్య, రవికుమార్, రామరాజు, ఏఓ తిరుపతి పట్నాయక్, ఏపీఓ రవి, సచివాలయ సిబ్బంది. అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగనన్నే నా ప్రాణాలు కాపాడాడు



జానం వాసుకు లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

చాపర గ్రామానికి చెందిన జానం వాసు.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమాని.. ఇటీవల గుండె జబ్బు రావడంతో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అంతేకాకుండా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పలు పథకాల ద్వారా రూ.2,41,357 లబ్ధి పొందాడు. ఆదివారం గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యే రెడ్డిశాంతిని తన ఇంటికి ఆహ్వానించాడు. నా ప్రాణాలు కాపాడిన సీఎం జగనన్నకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపాడు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

పొందూరు: మండలంలోని దళ్లిపేట పంచాయతీ పరిధిలో దళ్లిపేట, పుల్లాజీపేట గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులకు 110 దుప్పట్లను పంపిణీ చేశారు. అల్బినా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను సంస్థ ప్రతినిధి దళ్లి అచ్యుతరావు, సర్పంచ్ కంబాపు నీలవేణి అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కంబాపు సూర్యారావు, వండాన అప్పలనాయుడు, రెడ్డి ఉమామహేష్, కొంచాడ ఉమ, రెడ్డి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.